# Communist Party of India (Marxist)

## Greater Hyderabad Central City Committee

1-7-144, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, Ph.27609083

E.mail:cpmhydcommittee@gmail.com

Secretary : **M.Srinivas** 9490098661


**ప్రచురణార్థం :** **తేది : 18-08-2022**

## ముషీరాబాద్ శ్రీకృష్ణ కాలనీ మున్సిపల్ పార్కు బోర్డును తొలగించిన భూకబ్జాదారులపై తక్షణమే కేసు నమోదు చేయాలి - సి.పి.ఎం. డిమాండ్

ముషీరాబాద్ రాజాడీలక్స్ ప్రక్కనున్న శ్రీకృష్ణ కాలనీలోని మున్సిపల్ పార్కు అభివృద్ధి పనులను జి.హెచ్.ఎం.సి. చేపట్టింది. నిన్నటి రోజు పార్కుకు మున్సిపల్ పార్కు పేరుతో బోర్డు ఏర్పాటు చేయగా భూ కబ్జాదారులు అర్ధరాత్రి సమయంలో మున్సిపల్ బోర్డును తొలగించడంతోపాటు గోడలమీద రాసిన బోర్డుపై కూడా నల్లటి రంగు పూశారు. నిన్న మద్యాహ్నం పూట పార్కు పనులు చేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బందిని కూడా భూ కబ్జాదారులు తీవ్రంగా బెదిరించారు. పార్కు పనులను అడ్డుకుంటూ అధికారులను బెదిరిస్తున్నప్పటికీ భూ కబ్జాదారులపై జిహెచ్ఎంసి అధికారులు అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కబ్జాదారులనే వెనకేసుకొస్తున్నారు. ప్రభుత్వంలోని కొందరు పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కుమ్మక్కుతోనే భూ కబ్జాదారులు చెలరేగిపోతున్నారు. పార్కు బోర్డును తొలగించిన భూ కబ్జాదారులపై తక్షణమే కేసు నమోదు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ గారిని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

శ్రీకృష్ణ కాలనీలో 1970 లో ఆమోదించిన లేఅవుట్లో 1100 గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. ఈ పార్కు స్థలాన్ని కబ్జాచేయడానికి అనేకమంది ప్రయత్నించి విఫలమయ్యారు. పార్కుగా అభివృద్ధి చేయడానికి స్థానిక కాలనీ కమిటీ అనేక దఫాలుగా మున్సిపల్ అదికారులను కలిశారు. 2015 లో పార్కు పనులు మొదలు పెట్టగా ఒక భూ కబ్జాదారుడు తప్పుడు డాక్యుమెంట్లతో కోర్టులో స్టేతెచ్చాడు. ఇటీవల స్టే వెకేట్ కావడంతో తిరిగి పార్కు పనులు మొదలయ్యాయి. తప్పుడు డాక్యుమెంట్లతో మున్సిపల్ ఇంటి నెంబర్ని సృష్టించాడు. భూమిపై రిజిస్ట్రేషన్ చేయించు కున్నాడు. పక్క ఇంటి పేరుతో ఎలక్ట్రిసిటీ కనెక్షన్ తెచ్చుకున్నాడు. ఈ భూమిని తాకట్టు పెట్టి బ్యాంకులో లోన్ కోసం ప్రయత్నించాడు. ఆస్తిపన్ను చెల్లించినట్లు తప్పుడు రసీదులు సృష్టించాడు. ఈ తప్పుడు డాక్యుమెంట్లను బట్టబయలు చేస్తూ కాలనీ కమిటీ అధికారులకు విజ్ఞాపనలు ఇవ్వడంతోపాటు కోర్టులో కూడా వాదనలు వినిపించింది. సివిల్ కోర్టు, హైకోర్టులలో వ్యతిరేకంగా భూకబ్జాదారులకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. అయినా కొత్త లిటిగేషన్ వేస్తూ పార్కును కబ్జాచేసే ప్రయత్నం చేస్తున్నాడు. రౌడీలతో కాలనీ వాసులను బెదిరిస్తున్నాడు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వంలో పై స్థాయిలో ఉన్న వ్యక్తులు అతనికే పరోక్షంగా మద్దతిస్తూ కబ్జాకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పార్కు పనులను తక్షణమే పూర్తి చేయాలని భూ కబ్జాదారులను అరెస్టు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

**(ఎం.శ్రీనివాస్)**
కార్యదర్శి